ChimataMusic.com

# ఆకాశం దించాలా.. నెలవంక తుంచాలా!!

**చిత్రం : భక్త కన్నప్ప (1976)**

**పాడినవారు: రామకృష్ణ, P.సుశీల**

**గీతరచయిత: ఆరుద్ర**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

ఆకాశం దించాలా.. నెలవంక తుంచాలా??

సిగలో వుంచాలా... ఆ ఆ..

ఆకాశం దించాలా.. నెలవంక తుంచాలా??

సిగలో వుంచాలా??

చెక్కిలి నువ్వు నొక్కేటప్పటి చక్కిలిగింతలు చాలు!!

ఆకాశం నా నడుము.. నెలవంక నా నుదురు

సిగలో నువ్వేరా .. ఆ ఆ ఆ..

**చరణం 1:**

ఆ ఆ ఆ .. ఆ ఆ ఆ .. ఆ ఆ ఆ

పట్టు తేనె తెమ్మంటే చెట్టెక్కి తెస్తానే.. తెస్తానే..

మిన్నాగు మణినైనా పుట్టలోంచి తీస్తానే.. తీస్తానే..

ఆ ఆ ఆ.. పట్టుతేనె నీకన్నా తీయంగా వుంటుందా??

మిన్నాగు మణికైనా నీ ఇలువ వస్తుందా??

అంతేనా?? అంతేనా??

ఔను!! అంతేరా..

ఆకాశం అంచుల్లో.. భూదేవి కలిసేలా.. కౌగిట్లో కరిగేరా..

ఆకాశం అంచుల్లో.. భూదేవి కలిసేలా.. కౌగిట్లో కరిగేరా..

**చరణం 2:**

సూరీడు ఎర్రదనం సింధూరం చేస్తానే.. చేస్తానే..

కరిమబ్బు నల్లదనం కాటుక దిద్దేనే.. దిద్దేనే...

ఆ ఆ ఆ.. నీ ఒంటి వెచ్చదనం నన్నేలే సూరీడు!!

నీ కంటి చల్లదనం.. నా నీడ నా గూడు!!

అంతేనా?? అంతేనా??

ఔను!! అంతేరా..

హ హ హ..

మెరిసేటి చుక్కల్ని.. మిద్దెలోన చుట్టాలా?? తలంబ్రాలు పొయ్యాలా!!

ఆ ఆ..గుండెలోన గువ్వలాగ కాపురముంటే చాలు!!

ఆకాశం అంచుల్లో.. భూదేవి కలిసేలా..కౌగిట్లో కరిగేరా..

ఆ ఆ హహ్ హ్ ఆ.. మ్మ్ ఉహుహూ ఊ ఊ..